Civil Services (Main)
Examination- 2025

SLPM-D-TLG

తెలుగు / TELUGU

పేపరు II / Paper II

(సాహిత్యం) / (LITERATURE)

నిర్ణీత సమయం : **మూడు** గంటలు *Time Allowed : **Three** Hours*	గరిష్ఠ మార్కులు : **250** *Maximum Marks : **250***

ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

ఒకటి, ఐదు ప్రశ్నలు తప్పనిసరి మిగిలిన వాటిలో ఏ **మూడిటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరున క్రమంలో రానిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి కొట్టివేయకపోతే పాక్షికంగా రానిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

Question Paper Specific Instructions

Please read each of the following instructions carefully before attempting questions :

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

The number of marks carried by a question / part is indicated against it.

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

Word limit in questions, wherever specified, should be adhered to.

Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

Optional Province · optionalprovince.com

SECTION A

Q1. ఈ క్రింది పద్యాలకు సూచించిన విధంగా 150 పదాలకు మించని వ్యాఖ్యాన రాయండి : *10×5=50*

(a) ఈ క్రింది పద్యమాధారముగా నాటి సామాజిక స్థితిని వర్ణించండి : *10*

నరనుత ! నీ ప్రసాదముననా కుదయించిన నందనున్ మహా
గురుతర యౌవరాజ్యమునకున్ దయతోనభిషిక్తుఁజేయఁగా
వరము ప్రసన్నబుద్ధి ననవద్యముగా దయసేయునెమిమ్మితో
నిరుపమదాన ! యట్లయిన నీకును నాకును సంగమంబగున్.

(b) ఈ కింది పద్యంలో ధర్మరాజు సూచించిన దూత లక్షణాలను వివరించండి : *10*

మనమునబక్షపాతగతి మాదెసమానుము ధర్మనీతి వ
ర్తనముల రెండు దిక్కుల హితంబును బెంపును గల్గునట్టి చొ
ప్పున విదురాది సజ్జనుల బుద్ధికి రానుచితంబుతోడిమె
ల్పునఁబరుసందనంబునను భూపతులెల్ల నఱుంగ నాడుమీ

(c) ఈ పద్యమునందలి శ్రీనాథునిరచనాచమత్కారాన్ని వివరించండి : *10*

అంగోద్వర్తనవేళనీవుదరహాసాంకూరము ల్లోచనా
పాంగ ప్రాంతములం దిగుర్వ నొక సయ్యాటంబుఁగల్పించినా
యంగు ళ్యాభరణంబు పుచ్చుకొనవా ! యాయుంగరంబిప్పుడే
శృంగారింపనిచేతఁబావకునకున్ జేయన్ హవిర్దానమున్.

Optional Province · optionalprovince.com

(d) ఈ క్రింది పద్యమునందలి రసాభివ్యక్తిని విశ్లేషించండి : 10

తు డిచినఁబోక మన్మథుని దుర్జనతా మహిమన్బొరింబొరిం
బడఁతి మెఱుంగుచెక్కిళులఁ బర్వెడుఘర్మముఁగాంచియంతనా
బడలిక చూడలేకిడుమపాట్లకుఁజొచ్చి నలంగితంచు నె
క్కుడు తమకంబుతోడఁదలగ్రుచ్చికవుంగిటఁగూర్చెనత్తఱిన్

(e) ఈ పద్యంలోని అలంకారవైచిత్రిని విశ్లేషించండి : 10

కనకవిలాసకుంభములు గబ్బికుచంబులలీలఁ జిత్రకే
తనములు పైఁటకొంగులవిధంబునఁగ్రాల గవాక్షముల్ రహిన్
గనుగవయట్లపొల్పెసగఁగా భువి భోగులు మెచ్చ భోగినీ
జనములరీతిఁజెల్వమరు సౌధనికాయము పాయకప్పురిన్.

Q2. మొదటి రెండు ప్రశ్నలకు వ్యాస రూపంలోను మూడవ ప్రశ్నకు సంక్షిప్త రూపంలోను సమాధానాలు రాయండి :

(a) దుష్యంత చరిత్రమాధారంగ నన్నయ కవితా గుణాలను విశ్లేషించండి ? 20

(b) శ్రీకృష్ణ రాయబారములో తిక్కన చూపిన రాజకీయ కోణమును ఆధునిక రాజకీయాలతో పోల్చి వివరించండి. 20

(c) మొల్ల తన రచనా విధానాన్ని అవతారికా పద్యాలలో వివరించిన అంశాలను విశదపరచండి. 10

Optional Province · optionalprovince.com

Q3. మొదటి రెండింటికి వ్యాస రూపంలోను మూడవ ప్రశ్నకు సంక్షిప్త రూపంలోనూ సమాధానాలు రాయండి :

(a) మీపాఠ్యాంశం ఆధారంగా గుణనిధి కథలోని వాస్తవికతను విశ్లేషించండి. *20*

(b) "కందువమాటలు, సామెతలందముగాఁగూర్చిచెప్పనది తెనుంగునకున్ బొందై రుచియై వీనులవిందై" ఉంటుందన్న మొల్ల అభిప్రాయం తన కవితాముఖంగా సమన్వయించండి. *20*

(c) సుగాత్రి శాలినుల కథలోని ప్రణయ తత్వాన్ని వివరించండి. *10*

Q4. మొదటి రెండు ప్రశ్నలకు వ్యాస రూపంలోను మూడవ ప్రశ్నకు సంక్షిప్త గాను సమాధానాలు రాయండి :

(a) ఆంధ్ర నాయక శతకంలోని వస్తువైవిధ్యాన్ని చారిత్రక సాంఘిక కోణంతో విశదపరచండి ? *20*

(b) సుగాతిశాలినుల కథాచిత్రణలో సూరన చూపిన నేర్పును వివరించండి ? *20*

(c) దుష్యంతునికి శకుంతలకు మధ్య జరిగిన సంభాషణా వైచిత్రిని సమీక్షించండి ? *10*

Optional Province · optionalprovince.com

SECTION B

Q5. కింది కవితాఖండికలకు సూచించిన విధంగా సమాధానాలు విశ్లేషిస్తు రాయండి : *10×5=50*

(a) ఈ కవితలోని కవి ఆంతర్యమును విశ్లేషించుము : *10*

అవిరళ స్వేచ్ఛ వెన్కముందరయఁబోక
వారిదమ్ములు చిత్ర కాశ్మీర రుచులఁ
బూని విహరించుఁబశ్చిమ భూధరమున
రజని రానున్న దంచుఁదెల్పంగ రాదె

(b) ఈ క్రింది పద్యంలోని వ్యజ్ఞ్య వైభవాన్ని వివరించండి : *10*

అంతలో లోకబాంధవుడస్తమించె
అస్తగిరి గహ్వరాంతర నిత్య స్థితాంధ
కార కృష్ణవర్ణాహిసంచారభయద
మై ककుప్పులు శ్యామలమ్మై తనర్చె

(c) ఈ కవితాఖండికలోని సామజికాంశాన్ని విశ్లేషించండి : *10*

మీకన్నుల చూపులు సరళరేఖలో / రేఖచెదిరితేగొల్లుమనిపోతారు
రేఖ కవతలివారంతా నేరగాళ్లు / రేఖను రక్షించడానికే
న్యాయస్థానాలు, రక్షక భటవర్గాలు, / చెరసాలలు, ఉరికొయ్యలు.
రేఖను కాపాడక తీరదు.

(d) ఈ పద్యములోని కవి ఆంతర్యాన్ని వివరించండి : *10*

హృదయములేని లోకము సుమీయిది మాపుల పశ్చిమంబుగా
ను దయముతూర్పుగా నడచుచుండు సనాతన ధర్మ ధేనువుల్
పిదికిన పాలుపేదకు లభింపవు శ్రీగలవానియాజ్ఞలో
బెదవిఁగదల్పఁజాల రరవింద భవప్రముఖామృతాంధసుల్.

Optional Province · optionalprovince.com

(e) ఈ క్రింది ఖండికలోని భావార్థాన్ని విశదపరచండి : *10*

నేల నిదురపోయె
నింగి నిదురపోయె
గాలినిదురపోయె రేడో
కండె అదరిపోయె

Q6. మొదటి రెండు ప్రశ్నాలకు వ్యాస రూపంలోను మూడవ ప్రశ్నకు సంక్షిప్త రూపంలోనూ సమాధానాలు రాయండి :

(a) ఆధునిక కథారచనకు 'గురజాడయే అడుగు జాడ' అన్న ప్రశంసను ఆణిముత్యాలు ద్వారా నిరూపించండి ? *20*

(b) 'ఆంధ్రప్రశస్తి'లో విశ్వనాథ కవితా వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి. *20*

(c) జాషువా గబ్బిలంతో పలికిన మాటలలో స్పృశించిన ప్రదేశాల, వ్యక్తుల విశేషాలను వివరించండి. *10*

Q7. మొదటి మూడు ప్రశ్నాలకు వ్యాస రూపంలోను మూడవ ప్రశ్నకు సంక్షిప్త రూపంలోను సమాధానాలు రాయండి :

(a) శ్రీ శ్రీ ప్రాచీన వస్తువులను అభ్యుదయ కవితా ప్రతీకలుగా వినియోగించిన విధానాన్ని విశ్లేషించండి. *20*

(b) 'శారద లేఖలు' – లోని స్త్రీ మనస్తత్వాన్ని నాటి సాంఘిక స్థితిగతుల ఆధారంగా వివరించండి. *20*

(c) కమ్మార వసంత రాయలు కావ్యంలోని సి. నారె రచనా శిల్పాన్ని ఆవిష్కరించండి ? *10*

Optional Province · optionalprovince.com

Q8. మొదటి రెండు ప్రశ్నలకు వ్యాస రూపంలోను మూడవ ప్రశ్నకు సంక్షిప్త రూపంలోను సమాధానాలు రాయండి :

(a) 'అల్పజీవి' – నవలను మనస్తత్వ శాస్త్ర దృక్పథంతో విశ్లేషించండి ? *20*

(b) ఎన్.జి.ఓ. నాటకంలో ఆత్రేయ చిత్రించిన మధ్యతరగతి జీవన ఆటుపోట్లను చర్చించండి ? *20*

(c) కృష్ణ పక్షంలోని ఆత్మాశ్రయ ప్రణయ తత్వాన్ని వివరించండి. *10*

Optional Province · optionalprovince.com